DD9 వార్త

తెలుగు దినపత్రిక

ఆదివారం, సెప్టెంబర్ 14, 2025


## గ్రామాలన్నీ గులాబీ కోటలు

- కమిటీలతో పార్టీ బలోపేతం చేద్దాం
- భవిష్యత్ అంతా గులాబీ జెండాదే
- నియోజకవర్గ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ

3లో



## భారీ వర్షానికి తెగిన రోడ్లు

- నిలిచిపోయిన రాకపోకలు
- స్పందించిన మంత్రి



3లో

## కలెక్టర్ గారు..

# ప్రాణాలు పణంగా పెట్టాలా?

నడి గోదావరిలో రీచ్‌ల కోసం సర్వేలా..

జరగరానిది జరిగితే ఎవరిది బాధ్యత









- ఏదైనా ప్రమాదం జరిగితే ఏం చేసి ఉండేవారు
- నిండు గోదావరిలో సర్వే ఎందుకు చేయాల్సి వచ్చింది
- విచారణ చేయకుండా మౌనం ఎందుకు
- బాధ్యులపై చర్యలు ఉండవా
- ఇంత సీరియస్ విషయాన్ని తేలిగ్గా తీసుకుంటారా
- సర్వేల మాటను ఆర్థిక లావాదేవీలు ఉన్నాయట

నిండు గోదావరిలో ఇసుక సర్వే చేసిన అధికారుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఇసుక రీచ్ ల కేటాయింపు కోసం ఇటీవల ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరిలో పడవలు వేసుకుని మరి కాంట్రాక్టర్ తో కలిసి అధికారులు చేసిన సర్వే వ్యవహారం పై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్థికపరమైన లోపాయికారి ఒప్పందాల నేపథ్యంలోనే గోదావరిలోని ఇసుక రీచ్ ల హద్దులను నిర్ణయించేందుకు అధికారులు వెళ్లడం విమర్శలకు దారి తీస్తుంది. వర్షాకాలంలో ర్యాంపుల కోసం తెగబడి బరితెగించి సర్వేలు చేయడంపై ఆగ్రహం వ్యక్తమౌతుంది. అసలు ఈ సమయంలో అంత హడావుడిగా సర్వేలు చేయడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి వ్యవహారం మొత్తం జిల్లా కలెక్టర్ కు తెలిసి జరిగిందా.? తెలియకుండా జరిగిందా ? అనే విషయాలు చర్చనీయాంశంగా మారాయి. కాంట్రాక్టర్లు ఒత్తిడి మేరకు ఆర్థికపరమైన లోపాయి కారి ఒప్పందాల నేపథ్యంలో ఈ సర్వేల తంతు జరిగినట్లుగా తెలుస్తుంది.

- డిడి 9వార్త ములుగు

2లో



## ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థి మృతి

- ఫిట్స్ వచ్చినట్లు అనుమానాలు
- ప్రైవేట్ ఆస్పత్రికి తరలింపు
- మా కుమారుడికి ఎలాంటి ఆరోగ్య సమస్య లేదు
- వివరించిన తల్లిదండ్రులు

6లో





6లో

## అమర వీరులు సాయుధ పోరాట యోధులు

- తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించండి
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరావు

## ఆదివాసి హక్కులపై అవగాహన సదస్సు

- ప్రభుత్వాలు పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలి
- ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

5లో





## కలెక్టర్ గారు..

# ప్రాణాలు పణంగా పెట్టాలా?

### నడి గోదావరిలో రీచ్‌ల కోసం సర్వేలా..

### జరగరానిది జరిగితే ఎవరిది బాధ్యత

నిండు గోదావరిలో ఇసుక సర్వే చేసిన అధికారుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఇసుక రీచ్ ల కేటాయింపు కోసం ఇటీవల ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరిలో పడవలు వేసుకుని మరి కాంట్రాక్టర్ తో కలిసి అధికారులు చేసిన సర్వే వ్యవహారం పై అనేక విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఆర్థికపరమైన లోపాయికారి ఒప్పందాల నేపథ్యంలోనే గోదావరిలోని ఇసుక రీచ్ ల హద్దులను నిర్ణయించేందుకు అధికారులు వెళ్లడం విమర్శలకు దారి తీస్తుంది. వర్షాకాలంలో ర్యాంపుల కోసం తెగబడి బరితెగించి సర్వేలు చేయడంపై ఆగ్రహం వ్యక్తమౌతుంది. అసలు ఈ సమయంలో అంత హడావుడిగా సర్వేలు చేయడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి వ్యవహారం మొత్తం జిల్లా కలెక్టర్ కు తెలిసి జరిగిందా.? తెలియకుండా జరిగిందా ? అనే విషయాలు చర్చనీయాంశంగా మారాయి. కాంట్రాక్టర్లు ఒత్తిడి మేరకు ఆర్థికపరమైన లోపాయి కారి ఒప్పందాల నేపథ్యంలో ఈ సర్వేల తంతు జరిగినట్లుగా తెలుస్తుంది.

- ఏదైనా ప్రమాదం జరిగితే ఏం చేసి ఉండేవారు
- నిండు గోదావరిలో సర్వే ఎందుకు చేయాల్సి వచ్చింది
- విచారణ చేయకుండా మౌనం ఎందుకు
- బాధ్యులపై చర్యలు ఉండవా
- ఇంత సీరియస్ విషయాన్ని తేలిగ్గా తీసుకుంటారా
- సర్వేల మాటను ఆర్థిక లావాదేవీలు ఉన్నాయట





**డిడి 9వార్త ములుగు**

ములుగు జిల్లాలో అవినీతి పాలన రాజ్యమేలుతుంది. పాలనాధికారి పనితీరులో వైఫల్యాన్ని ప్రస్ఫుటం చేసేలా అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి ఇటీవల జిల్లాలోని వెంకటాపురం మండలంలో ఇసుక రీచ్ ల సర్వేల మాటను జరిగిన తంతు జిల్లాలో పాలనాపరమైన వైఫల్యానికి నిదర్శనంగా నిలిచింది ఇసుక మాఫియా ఒత్తిడి మేరకు నిండు గోదావరిలో పడవలు వేసుకొని మరీ ఇసుక రీచ్ ల కోసం అధికారులు నిర్వహించిన సర్వే అంశం వివాదాస్పదంగా మారింది. ఉధృతంగా ఉన్న గోదావరిలో పడవలపై వెళ్లి సర్వేలు చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నలు ఇక్కడ వ్యక్తం అవుతున్నాయి . కేవలం ఇసుక మాఫియా ఇచ్చే ముడుపుల కోసం నిండు గోదావరిలో కాంట్రాక్టర్ల ను వెంటేసుకుని మరి అధికారులు సర్వేలకు వెళ్లిన వ్యవహారం విమర్శలకు తావిస్తుంది. గోదావరిలో నాటు పడవలు వేసుకొని సర్వేకు వెళ్లిన సందర్భంలో జరగరానిది ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది అనే ప్రశ్న ఇక్కడ వ్యక్తం అవుతున్నాయి. కేవలం మాఫియా ఇచ్చిన ముడుపుల కోసం ఉన్నత స్థాయి అధికారులు వర్షాకాలం సమయంలో సర్వేలకు అనుమతులు ఇవ్వడం ప్రోత్సహించడం వెనక ఆంతర్యం ఏమిటనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది.

### ఎందుకు విచారణ చేయలేదు..

నిండు గోదావరిలో ప్రమాదభరమైన ప్రయాణం చేసి నాటు పడవలో వెళ్లి అధికారులు సర్వే పేరుతో చేసిన భీభత్సంపై జిల్లా కలెక్టర్ ఎందుకు విచారణ చేపట్టలేదు అనేదానిపైనే ఇక్కడ చర్చలు సాగుతున్నాయి అసలు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండగా సర్వే చేసే అవకాశాలే ఉండవు . అయినా సరే ఇంత బరితెగింపు ఎందుకు చేయాల్సి వచ్చింది అనే దానిపై కూడా విచారించాలి . కేవలం ఇసుక మాఫియా ఆడించినట్లుగా ఆడటానికి అధికారులు ఉన్నారా అనేది ఇక్కడ స్పష్టం కావాల్సిన అవసరం ఉంది కనీసం నిజాయితీగా పని చేయలేకపోయినా ఇలాంటి అరాచకాలకు సహకరించడం ఘోరతప్పిదమని భావన ప్రజల్లో వచ్చింది . అయినా సరే ఇంత సీరియస్ విషయాన్ని కనీసం పట్టించుకోకుండా కలెక్టర్ వి స్మ రించడంపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి పడవలపై సర్వే చేయడానికి అవకాశం ఇచ్చిన అధికారులు ఎవరు వెళ్లిన అధికారులు ఎవరు అనే విషయంపై సమగ్ర విచారణ చేసి ఇప్పటికైనా కలెక్టర్ చర్య తీసుకోవాలని ప్రజల నుండి వస్తున్న అభిప్రాయాలు.

## కలెక్టర్ గారు.. ఇదేమి దారుణం

ప్రాణాలు సైతం పణంగా పెట్టి నిండు గోదావరిలో నాటు పడవలపై ఇసుక రీచ్ ల సర్వేల కోసం వానను సైతం లెక్కచేయకుండా అధికారులు వెళ్లిన సంఘటన పై జిల్లా కలెక్టర్ మౌనంగా ఉండడం విమర్శలకు తావిస్తుంది ప్రమాద భరితంగా ఉన్న సమయంలో ఇసుకంతా గోదావరిలో మునిగి ఉండగా హద్దులు నిర్ణయించే ప్రక్రియను నిండు గోదావరిలో చేపట్టేందుకు వెళ్లడం వెనక భారీగా ముడుపులు చేతులు మారాయని ఆరోపణలు నేపథ్యంలో కలెక్టర్ సైతం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకోకపోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి జిల్లాలో కలెక్టర్ ప్రమేయం లేకుండానే ఇలాంటి సర్వేలు జరుగుతున్నాయా లేదా కలెక్టర్ తెలిసి ఈ సర్వే జరిగిందా అనే ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది ఒకవేళ కలెక్టర్ ప్రమేయం లేకుండా గోదావరి నదిలో సర్వే చేయడం జరిగి ఉంటే ఇంత సీరియస్ ఘటనను ఆయన ఎందుకు తేలిగ్గా తీసుకున్నారు అనే ప్రశ్నలు కూడా వ్యక్తం అవుతున్నాయి నిజానికి నిండు గోదావరిలో జరగరానిది ఏదైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారు ప్రభుత్వానికి సైతం చెడ్డ పేరు వచ్చేది మరి ఇలాంటి పరిస్థితుల్లో అడ్డగోలుగా ఏకపక్ష నిర్ణయాలతో ఒకవేళ అధికారులు సర్వే చేసి ఉంటే కలెక్టర్ సమగ్ర విచారణ చేసి బాధ్యులపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. కానీ ఆ దిశగా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఆయన పనితీరుపై విమర్శలు వెలువెత్తుతున్నాయి నిజానికి ములుగు జిల్లాలో అవినీతి పాలన రాజ్యమేలుతోంది ముఖ్యంగా ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడ్ ద్వారా ఇసుక లారీలు తరలిస్తున్నా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న జిల్లా కలెక్టర్ పట్టించుకోకపోవడం అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



# రాష్ట్ర విభజన సమస్యలతో రాజుపేట కాలనీ వాసులు ఇబ్బందులు



## ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

- **నాణ్యతలేని ఆహారంపై మండిపడ్డ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు, సెప్టెంబర్ 13 (డిడి 9 వార్త):** పినపాక మండల పరిధిలోగల ఐలాపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతపై పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆకస్మికంగా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే, విద్యార్థుల కు అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. నాసిరకమైన పప్పు, తక్కువ పరి మాణంలో వండిన అన్నం, కూరలు చూసి వార్డెన్, హెడ్మాస్టర్ పై మండిపడ్డారు."ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు సరైన ఆహారం అందించడంలో అలసత్వం ఎందుకు?" అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. వంట సిబ్బందిని అడిగి వంట వివరాలు తెలుసుకొని, సుమారు 17 కేజీల అన్నం తక్కువగా వండారని, ఇది విద్యార్థులకు ఎలా సరి పోతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.మెస్ పరిస రాలను పరిశీలించిన ఎమ్మెల్యే, వండిన వంటలను స్వయంగా రుచి చూశారు. "ఇలాంటి ఆహారం మీరు తింటారా?" అంటూ ప్రశ్నించారు. అవుట్సోర్సింగ్ సిబ్బంది సమ్మెలో ఉంటే తాత్కాలిక సిబ్బందిని ఎందుకు నియమించలేదని హెడ్మాస్టర్‌ను నిలదీశా రు.విద్యార్థుల సమస్యలు స్వయంగా అడిగి తెలుసు కున్నఎమ్మెల్యే, వెంటనే ఏటీడీవోతో ఫోన్‌లో మాట్లాడి కఠిన సూచనలు జారీ చేశారు. "సమయానికి భోజనం ఇవ్వకపోవడం వల్ల పిల్లలకు ఏమైనా ఇబ్బందులు అయితే ఎవరు బాధ్యత వహిస్తారు?" అని ప్రశ్నించా రు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం పేద పిల్లలకు నాణ్యమైన విద్య, ఆహారం అందించడం. ఎవరి నిర్లక్ష్యం వల్లా ప్ర భుత్వ ప్రతిష్ఠ దెబ్బతినే పరిస్థితి ఉండదు" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే మరల తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని హితవు పలికారు






# గ్రామాలన్నీ గులాబీ కోటలు కమిటీలతో పార్టీ బలోపేతం చేద్దాం

- **భవిష్యత్ అంతా గులాబీ జెండాదే - నియోజకవర్గ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ , మానే రామకృష్ణ**

భద్రాచలం, సెప్టెంబర్ 13 ( డి డి 9 వార్త) భద్రాచలం పట్టణంలోని తెలంగాణ టూరిజం హోటల్‌లో BRS పార్టీ నియోజకవర్గ స్థాయి కీలక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావులప ల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, బోదేబోయిన బుచ్చయ్య మాట్లాడుతూ, "BRS నియోజకవర్గంలో బలమైన రాజకీయ శక్తిగా నిలిచింది. గెలిచిన ఎమ్మెల్యే పార్టీ మారినా మా పార్టీ చెక్కు చెదరలేదు. భవిష్యత్‌లో ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని మరింత పటిష్ఠం చేస్తాం. నియోజకవర్గం అంతా గులాబీ జెండాలతో అలరారాలి" అన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు సాగి శ్రీనివాస్ రాజు, మండల అధ్యక్షు లు పెనుమల్లు రామకృష్ణ రెడ్డి, గంప రాంబాబు, దొడ్డి తాతరావు, ఐనవోలు పవన్ కుమార్, కణితి రాముడు, ఎండీ జానీ పాషా, ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచందర్ రావు, సోమిడి నరసింహరావు, సాంబమూర్తి, జానకి రమణ, శాశగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షా నికి తెగిన రోడ్డు

**కన్నాయిగూడెం,డిడి9వార్త సెప్టెంబర్ 13:** గత రెండు రోజులగా కురు స్తున్న భారీ వర్షాలకు గుర్రేవుల గ్రామం నుంచి బూపతిపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి తెగిపోయింది.దీంతో ప్రయాణికులకు రాకపోకలు నిలిచిపో యాయి. బూపతిపురం సమీపంలో ఉన్న వాగుపై ఉన్న వంతెనపై గుంతలగా మారడంతో నీటి ప్రవాహానికి బ్రిడ్జి కుంగిపోయింది.కన్నాయిగూడెం మండల కేంద్రానికి రావడానికి నిత్యావసర సరుకుల నిమిత్తం కొరకు అనేక ఇబ్బందు లు పడుతున్నారని వాపోయారు.రోజూ వందలాది వాహనాలు తిరుగుతూ ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం చెప్పట్టాలని బూపతిపురం స్థానికులు కోరారు.



# షాట్ సర్క్యూట్ తో కొప్పూసూరులో రేకుల ఇల్లు దగ్ధం

**ములుగు జిల్లా డిడి9 వార్త సెప్టెంబర్ 13:** షాట్ సర్క్యూట్ తో రేకుల ఇల్లు దగ్ధం అయిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెలితే ములుగు జిల్లా,వాజేడు మండలం పరిధి లోని కొప్పుసూరు గ్రామంలో రొడ్డ మహేష్ రేవతి లు నివసించే రేకుల ఇల్లు శనివారం రాత్రి 10గంటల సమయంలో షాట్ సర్క్యూట్ సంభవించి దగ్ధం అయ్యింది,దీంతో వారికీ నిలువ నీడ లేకుండా పోయింది, విద్యుత్ అధికారులు ఎఇ హర్షిత్ ,రెవెన్యూ అధికారి కుమారస్వామి కి గ్రామస్థులు తెలియజేయగా సంఘటన స్థలానికి వచ్చి పరిశీలిస్తామని తెలియజేసేరు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెయ్యాలని బాధితులు కోరుతున్నారు



# ఆదివాసి యువకుడికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు

- నిరుపేద విద్యార్థికి ఐటిడిఏ నుంచి 30 వేల ప్రోత్సాహక చెక్కు అందజేసిన పీఓ బి రాహుల్ ఐఏఎస్

**భద్రాచలం, సెప్టెంబర్ 13 (డిడి 9 వార్త):** నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆదివాసీ యువకుడు పట్టుదలతో, ఏకాగ్రతతో చదివి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఏ. హిస్టరీ కోర్సులో సీటు సాధించి కీర్తి సాధించాడు. దుమ్ముగూడెం మండలం తాటివారిగూడెం గ్రామానికి చెందిన పాయం కాంతారావు విజయం స్థానికంగా ప్రశంసలు పొందుతోంది. శనివారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తన చాంబర్లో కాంతారావును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - "ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత విద్యలో సీటు సాధించడం కాంతారావు కష్టానికి నిదర్శనం. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తి నింపాలి" అని అన్నారు. కాంతారావుకు ఎం.ఏ. హిస్టరీ కోర్సు చదువుకోవడానికి ప్రోత్సాహకంగా 30 వేల రూపాయల చెక్కు అందజేశారు. విద్యార్థి ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థులకు మార్గదర్శనం చేసి చదువుపై మక్కువ పెంచాలని, తల్లిదండ్రులపై ఆర్థికభారం తగ్గించేలా స్వయం సహాయక మార్గాలు ఆలోచించాలని సూచించారు.



## హెచ్ పి పెట్రోల్ బంకులో మోసాలు.... లీటర్ పెట్రోల్ లో అర లీటర్ నీళ్లు

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 13(డిడి 9 వార్త):**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం శేర్రిగూడ హెచ్ పి పెట్రోల్ బంక్‌లో నీళ్లు కలిసిన పెట్రోల్ కలకలం సృష్టించింది. శుక్రవారం రాత్రి మహేష్ అనే వ్యక్తి పెట్రోల్ కొట్టించుకోగా ఈ రోజు తన కారు ఆగిపోయింది. బంక్ వద్దకు వచ్చి వాటర్ బాటిల్‌లో పెట్రోల్ కొట్టించగా, అందులో కూడా నీళ్లు ఉన్నట్లు తేలడంతో సిబ్బందితో ఘర్షణ పడ్డాడు. లీటర్ పెట్రల్ లో అర లీటర్ నీళ్లు కలుపుతున్నారని వాహనదారులు వాపోతున్నారు. పెట్రోల్ లో నీళ్లు కలపడంతో ఇంజన్లు దెబ్బతింటున్నాయని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ బంకుల మోసాలపై అధికారులు దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పెట్రోల్ బంకుల యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని, పెట్రోల్ పంపుల యజమానులు మోసాలకు పాల్పడుతుండడంతో తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. గతంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఉప్పల్ మండలం పరిధిలో నల్ల చెరువుకట్ట సమీపంలో భారత్ పెట్రోల్ పంపులో ఓ వాహనదారుడు లీటర్ పెట్రోల్ బాటిల్‌లో కొట్టించడంతో పెట్రోల్ తక్కువ రావడంతో పెట్రోల్ బంకు యాజమాని మోసం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసింది.



## రహదారి- రోడ్ల తీరిది

- ధ్వంసమైన రోడ్లు
- ప్రయాణికులకు తప్పని కష్టాలు
- చర్ల, సుబ్బంపేట పంచాయతీ,

**సెప్టెంబర్ 13 (డిడి 9 వార్త)**

చర్ల మండలం, సుబ్బంపేట పంచాయితీ పరిధిలో కురుస్తున్న వర్షాలు, ఇసుక లారీల కారణంగా భద్రాచలం వెంకటాపురం రహదారి పూర్తిగా దెబ్బతింది. ఈ కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈరోజు ఒకేసారి ఆర్టీసీ బస్సు, లారీ రెండు రోడ్డుపైన ఇరుక్కుపోవడం వల్ల ప్రయాణికులు వాహనదారులు మరింత ఇబ్బంది పడ్డారు. చివరకు గ్రామస్థులు జెసిబి సహాయంతో వాటిని బయటకు తీశారు. పూర్తిగా రోడ్డులు దెబ్బతిన్నందున, రోడ్ల పైన గుంతల కారణంగా వాహన దారులు రోజుకు ఒక్కసారైనా ప్రమాదానికి గురవుతున్నారు . రోడ్లు పూర్తిగా బురదమయం కావడం వల్ల వాహనదాలకు



ప్రయాణం కష్టతరంగా మారింది కావున ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆ యా శాఖల ప్రభుత్వ అధికారులు స్పందించి రోడ్లకు మరమత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

## • కరెంటు మీటర్ల మంజూరు కోరుతూ సిపిఎం వినతి



**భద్రాచలం, సెప్టెంబర్ 13 ( డిడి9 వార్త)**రాష్ట్ర విభజన కారణంగా గత 12 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రాజుపేట కాలనీ విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం డిమాండ్ చేసింది. భద్రాచలం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీసీఎల్ ఏఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి మాట్లాడుతూ, భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రాజుపేట కాలనీని ఆంధ్రప్రదేశ్‌లోని ఎటపాక, పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలకు విలీనం చేసినప్పటి నుంచి కొత్త విద్యుత్ కనెక్షన్ల విషయంలో ఇరువురు రాష్ట్రాల విద్యుత్ శాఖ అధికారులు బాధ్యత తప్పించుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. "కొత్త మీటర్లు మంజూరు చేసే విషయంలో స్పష్టత లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. గత పదేళ్లుగా పలుమార్లు విజ్ఞప్తులు చేసినా పరిష్కారం కాని ఈ సమస్యపై ఇప్పుడు ఉన్నతాధికారులు కూర్చొని చర్చించి తక్షణ పరిష్కారం చూపాలి. లేని పక్షంలో ఆందోళనలను ముమ్మరం చేస్తాం" అని గద్దం స్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి కనకశ్రీ, శాఖ కార్యదర్శులు జి నాగలక్ష్మి, కాకా రమణ, వినియోగదారులు దేవి, కర్రీ శివ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని మణుగూరు ప్రెస్ క్లబ్ డిమాండ్

- **జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని మణుగూరు ప్రెస్ క్లబ్ డిమాండ్**

**మణుగూరు, సెప్టెంబర్ 13 (డిడి 9 వార్త):**

మణుగూరులో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణం ఎత్తివేయాలని ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి మణుగూరు పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా కొనిచర్ల గ్రామంలో ఎరువుల సమస్యను వెలుగులోకి తెచ్చిన టీ న్యూస్ బ్యూరో రిపోర్టర్ సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు, లైవ్ టెక్నీషియన్‌లపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడం అన్యాయమని మీడియా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "నిజాలు చెప్పిన జర్నలిస్టులకే కేసులు పెడతారా? ఇది ఎక్కడి న్యాయం?" అంటూ నినాదాలు చేశారు.

"ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం జర్నలిస్టుల బాధ్యత. అలాంటి వారిపై కేసులు పెట్టడం హేయమైన చర్య" అని TUWJ, TEMJ(U), TJF జిల్లా నాయకులు రాపర్తి శ్రీహరి, వన్నం కృష్ణమోహన్, పొనుగంటి కృష్ణ, ప్రసాదు, రవికిరణ్ తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పిండిగ వెంకట్, శ్రీను, కిషోర్, చందు, భాష, బాబి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా చింతిరాల అరుణ్ రాజ్ నియామకం

**భద్రాచలం, సెప్టెంబర్ 13 (డిడి 9 వార్త):** హైదరాబాద్ గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను హాజరై, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్లు, నియోజకవర్గ అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా నూతన జిల్లా కోఆర్డినేటర్‌గా చింతిరాల అరుణ్ రాజ్ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ రోషిని జైశ్వాల్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తిక్ సంయుక్తంగా అందజేశారు.



నియామక పత్రం అందుకున్న అరుణ్ రాజ్ మాట్లాడుతూ - "జిల్లాలో యూత్ కాంగ్రెస్ శక్తిని పెంచే దిశగా పని చేస్తాను. సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రతి యువకుడికి చేరేలా కృషి చేస్తాను" అని సంకల్పం వ్యక్తం చేశారు.

# మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ నీ బలోపేతం చేస్తాం

- **రానున్న రోజుల్లో రాష్ట్రం లో ఎగిరేది గులాబీ జెండానే"**
- **బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంపా రాంబాబు**

**వెంకటాపురం, సెప్టెంబర్ 13 (డిడి 9 వార్త):**

మండల స్థాయిలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంపా రాంబాబు , జిల్లా సీనియర్ నాయకులు గూఢపర్తి నరసింహ మూర్తి ఒక పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు, యువత గ్రామస్థాయి నుంచి చురుకుగా పనిచేస్తే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎగిరేది గులాబీ జెండానేనని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బీఆర్ఎస్ జెండాతో గెలిచిన శాసనసభ్యులు తెల్లం వెంకటరావు కాంగ్రెస్ పార్టీలో చేరి నియోజకవర్గ ప్రజలను మోసం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేశారు. కార్యకర్తలు ఈ పరిస్థితిని ప్రజలకు చెబుతూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, కష్టపడి సాధించిన తెలంగాణ సమాజం, రైతు సంక్షేమం, అభివృద్ధి పథకాలను గుర్తు చేస్తూ గంపా రాంబాబు, గ్రామ గ్రామాన తిరిగి బీఆర్ఎస్ బలంగా నిలబడేలా కృషి చేయాలని సూచించారు.



# ఆదివాసి హక్కులపై అవగాహన సదస్సు

- **ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, సెప్టెంబర్ 13 (డిడి 9 వార్త):**

భద్రాచలం మండలంలోని ఆదివాసి అభ్యుదయ భవనంలో నిర్వహించిన "ఆదివాసి హక్కులు - చట్టాలు" సెమినార్‌లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి హక్కుల ప్రకటించిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ, "ఆదివాసులు తమ హక్కులపై అవగాహన పెంచుకొని ఐకమత్యంతో పోరాడాలి. ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి ఆదివాసి కుటుంబానికి చేరేలా అందరం కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.




సెమినార్‌లో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొని ఆదివాసి సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. కార్యక్రమం విజయవంతంగా సాగింది.

# ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థి మృతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (డిడి9 వార్త )**

ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థి మృతిచెందిన సంఘటన భద్రాచలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెలితే ఎటపాక గ్రామానికి చెందిన తంగళ్ళపల్లి నాగమోహన్,సరిత దంపతుల కుమారుడు తంగళ్ళపల్లి లోకేష్ (8) ప్రతిరోజులాగే శనివారం ఉదయం 8 గంటలకు పాఠశాలకు వెళ్లాడు. అయితే తరగతి గదిలో కళ్ళు తిరుగుతున్నాయంటూ బెంచ్ మీద పడిపోయాడు తోటి విద్యార్థులు అక్కడున్న ఉపాధ్యాయులకు తెలుపగా తరగతిగదికి చేరుకునే లోపే ఫిట్స్ వచ్చినట్లు నోటిలో నురగతో మెలికలు తిరుగుతున్నాడని విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అప్పటికే ఆ విద్యార్థి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు, వెంటనే యాజమాన్యం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు,అక్కడ వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మంకు తరలించారు అక్కడ చిన్నారి మృతి చెందాడు చిన్నారి మరణ వార్త విన్న తల్లిదండ్రులు, బంధువులు పాఠశాల వద్దకు చేరుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "మా కుమారుడికి ఎలాంటి జ్వరం, మూర్ఛ, అనారోగ్యం ఏదీ లేదు. ఒక్కసారిగా కుప్పకూలి చనిపోవడమేంటి? దీనికి కారణం ఏమిటి?" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. వార్త తెలిసిన విద్యార్థి సంఘాలు, పలు రాజకీయ పార్టీల నాయకులు అక్కడికి చేరుకుని నిరసన తెలిపారు. విద్యార్థి మృతికి పాఠశాల యాజమాన్యం బాధ్యత వహించి, కుటుంబానికి తగిన నష్టపరిహారం చెల్లించాల్సిందిగా డిమాండ్ చేశారు. పాఠశాలలో ప్రాథమిక వైద్య సదుపాయాల లేమి, అప్రతిభావంతమైన చర్యలు విద్యార్థి ప్రాణం తీసాయని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం మాత్రం తమపై ఆరోపణలను ఖండించింది. "విద్యార్థి ఒక్కసారిగా



సొమ్మసిల్లిపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి, వెంటనే ఆసుపత్రికి తరలించాం. మా వంతు ప్రయత్నం చేశాం" అని యాజమాన్యం ప్రకటించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విద్యార్థి ఆకస్మిక మృతి వెనుక కారణాలు ఏవన్నది వెలుగులోకి తేవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.





# అమర వీరులు సాయుధ పోరాట యోధులు

- **తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించండి**
- **సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరావు**

**చర్ల, సెప్టెంబర్ 13 (డిడి 9వార్త)**

చర్ల స్థానిక సిపిఐ కార్యాలయం నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 వ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఈ నెల 11 నుంచి 17 వరకు వాడవాడలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు తొత్తులుగా ఉన్న పటేల్ పట్వారి జమీందారులను తరిమికొట్టిన కమ్యూనిస్టు గెరిల్లాలకు జోహార్లు మీ స్ఫూర్తిని నేటి యువతరానికి అందిస్తాం అన్నారు. 1948 సెప్టెంబర్ 17 న కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం జరిగిందన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాటాన్ని హిందూ ముస్లిం ఘర్షణలుగా చూపే మతోన్మాద కుట్రలను తిప్పి కొడదమన్నారు. పటేల్ చీకటి ఒప్పందం ఫలితమే నిజాం రాజుకు గవర్నర్ పదవి తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయింది తప్ప పటేల్ సైనిక చర్యల వల్ల కాదు అన్నారు. సాయుధ పోరాటంలో 4,000 మంది యువకిశోరాలు చనిపోయినారని 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టిన చరిత్ర సిపిఐ పార్టీ దన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని అప్పుడే వారికి ఘనమైన నివాళి అర్పించిన వాళ్ళం అవుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ సిపిఐ మండల కార్యదర్శి నూప పోతయ్య సీనియర్ నాయకులు నూక తిరుపతిరావు పాల్వంచ రామారావు సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ పాలెం సత్యనారాయణ కోడి రెక్కల రాజారావు కొవ్వాసి దేవయ్య భీమయ్య మడకం నందయ్య మురళి గుండె సమ్మయ్య నూప రాము డబ్బా శంకర్ గుండి శ్రీను మడకం కమలేష్ మడకం సోమయ్య చుక్కయ్య పోశయ్య దేవి మంగమ్మ నరసమ్మ అనసూర్య జోడి రామయ్య దీపక్ మహేష్ ముత్తయ్య తోట శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

